
www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 5 జూన్ 2023
5
కాకినాడ



తాటిపర్తిలో ఉత్సాహంగా సైకిల్ ర్యాలీ

ప్రజాశక్తి - పెద్దాపురం

యువ చైతన్య సేవాసమితి, నెహ్రూ యువ కేంద్ర, యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో తాటిపర్తిలో ఆదివారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని రామాలయం సెంటర్ నుండి ప్రారంభమైన ఈ సైకిల్ ర్యాలీ దివిలి గ్రామ సెంటర్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా వైసిఎస్ఎస్ ప్రెసిడెంట్ నల్లా లీలా వినోద్ కుమార్ మాట్లాడుతూ సైకిల్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించామన్నారు.



ర్యాలీలో పాల్గొన్న బాలలు

అభివృద్ధికి దూరంగా ఆటో నగర్

- అధ్వానంగా రహదారులు
- వర్షం వస్తే తప్పని ముప్పు
- కార్మికులకు అరకొర ఉపాధి



ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

జిల్లాలో కాకినాడ రూరల్ సర్పవరంలో ఉన్న ఏకైక ఆటోనగర్ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. కొన్నేళ్ల క్రితం ఏర్పాటు చేసిన దీన్ని ఇటు పాలకులు, అటు అధికారులు పట్టించుకోకపోవడంతో అసౌకర్యాల చెరలో కొట్టుమిట్టాడుతోంది. అధ్వానంగా మారిన రహదారుల వల్ల పారిశ్రామిక వాడ చిందరవందరంగా మారింది. వర్షం వస్తే నీరు బయటకు పోయే మార్గాలు లేక అస్తవ్యస్తంగా తయారవుతోంది. దీంతో పలువురు కార్మికులకు పూర్తిస్థాయిలో ఉపాధి దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు నెలకొంటున్నాయి. సుమారు 52 ఎకరాల విస్తీర్ణంలో సర్పవరం ఆటో నగర్ విస్తరించి ఉండగా 284 ప్లాట్లు ఉన్నాయి. ఇక్కడ పలు మెకానిక్ షెడ్లు, వెల్డింగ్ షాపులు, లారీలు, వ్యాన్ల మెకానిక్, బాడీ బిల్డింగ్, కట్టర్, పెయింట్లు, టైర్ల మార్పులు, ఎలక్ట్రికల్ తదితర పనులు చేసే చిన్న చిన్న పలు పరిశ్రమలు ఉన్నాయి. కాకినాడ సిటీకి 15 కిలోమీటర్ల దూరంలో సర్పవరం శివారులో 2000 సంవత్సరం మార్చి 27న ఆటో నగర్ ఏర్పాటయింది. ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 5 వేలమంది కార్మికులు ఉపాధి పొందుతున్నారు. ఓనర్ కం వర్కర్లుగానే ఎక్కువ మంది జీవనం పొందుతున్నారు.

సమస్యల వలయంలో...

ఎపిఐఐసి ఆటో నగర్ అభివద్ధికి నిధుల కొరత వల్ల సమస్యల వలయంలో చిక్కుకుంది. దాదాపు అన్ని రోడ్లు పూర్తిగా పాడయ్యాయి. గుంతలు ఏర్పడి అవస్థలు తప్పడం లేదని కార్మికులు వాపోతున్నారు. రహదారుల పరిస్థితి చూస్తుంటే భయమేస్తుందని, సరైన రహదారి లేకపోవడం తీవ్ర అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో రోజుల తరబడి మురుగు నీరు నిల్వ ఉండిపోతుందని, రోగాలు కూడా వస్తున్నాయని ఆందోళన చెందుతున్నారు. అనేక సమస్యలను ఎదుర్కొంటున్నామని పాలకులకు వివరించినా పట్టించుకోవడం లేదంటూ ది కాకినాడ ఆటో గేరేజ్ ఓనర్స్ అసోషియేషన్ కార్యదర్శి ప్రసాద్ తెలిపారు. ఇక్కడ ఒకేఒక్క ఐటి పార్కు ఉంది. వర్షం వస్తే ముంపు సమస్యలు వల్ల ఐటి ఉద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుంది. రాకపోకలు సాగించేందు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ముంపు నివారణకు శాశ్వత పరిష్కారం కోసం రూ.2 కోట్లు నిధులు కేటాయిస్తామని గతేడాది నవంబర్ 25న జిల్లాకు వచ్చిన సందర్భంగా పరిశ్రమల శాఖ మంత్రి అమర్నాథ్ ఇక్కడ పర్యటించి హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత నిధులు గనుక ఇస్తే కేంద్రం నుంచి మరో రూ.3 కోట్లు వచ్చే అవకాశం ఉందని ఇక్కడి అసోసియేషన్ నాయకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి ఇచ్చిన హామీ మేరకు తక్షణమే నిధులను కేటాయించి ఆటోనగర్ అభివద్ధికి సహకరించాలని కోరుతున్నారు. సమస్యలతో సహవాసం చేయలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో స్థానిక నేతలు కూడా త్వరితగతిన స్పందించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని పలువురు యజమానులు, కార్మికులు, అసోసియేషన్ సభ్యులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

కౌలు రైతుల జాతాపై ప్రచారం

ప్రజాశక్తి -కరప

కౌలు చట్టంలో భూ యజమాని సంతకం నిబంధనన ఎత్తివేయాలని, పలు డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా జూన్ 5వ తేదీ నుంచి కౌలు రైతుల జీపు యాత్ర నిర్వహిస్తున్నట్లు కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.రాజశేఖర్ తెలిపారు. ఆదివారం జాతాపై ప్రచారంలో భాగంగా కరప మండలంలో నడుకుదురు, కొరిపల్లి, వలసపాకల గ్రామాల్లో కౌలు రైతులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కౌలు చట్టంలో భూ యజమాని సంతకం నిభందన ఎత్తివేయకపోతే కౌలు దారుడికి ఏమాత్రం ఉపయోగం లేకుండా ఉందని విమర్శించారు. పంటలు పండించని భూ యజమానులకు పంట రుణాలు, రైతు భరోసా ఇస్తున్నారని ఇది ఎక్కడి న్యాయమని అయన ప్రశ్నించారు. కౌలు దారులకు న్యాయం చేయాలనుకుంటే పంట సాగు చేసేవారిని రైతు భరోసా కేంద్రం సిబ్బంది ఫీల్డ్ విజిట్ ద్వారా గుర్తించి వారిని ఈ క్రాప్‌లో నమోదు చేయాలని రాజశేఖర్ డిమాండ్ చేసారు. ఈ డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా జాతా నిర్వహించి విజయవాడ నుండి మంగళగిరి వరకు పాదయాత్ర చేపట్టామని రాజశేఖర్ తెలిపారు. దీనిలో భాగంగా కాకినాడ జిల్లాల్లో 7వ తేదీన జాతా జరుగుతుందని తెలిపారు. ఉదయం 8 గంటలకు కాకినాడ నుంచి నడుకుదురు, పెనుగుదురు, కరప, వలసపాకల, మీదుగా కాజులూరు మండలంలోకి యాత్ర సాగుతుందని తెలిపారు. ఈ జాతాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లంక చంద్రరావు, నూరుకుర్తి వెంకటరమణ, ఆదినారాయణ పాల్గొన్నారు.


కరపత్రాలను పంపిణీ చేస్తున్న రాజశేఖర్


పోస్టుకార్డులు చూపుతున్న పెన్షనర్లు

పిఎంకు ఇపిఎఫ్ పెన్షనర్ల పోస్టుకార్డులు

ప్రజాశక్తి-కాకినాడ

ఎపిఆర్‌పిఎ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు ఆధ్వర్యంలో ఇపిఎఫ్ పెన్షనర్ల సమస్యలపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి జగన్నాథపురం రైస్ మిల్ వర్కర్స్ అసోసియేషన్ సభ్యులు పోస్ట్ కార్డులు పంపించారు. వార్ఫ్ రోడ్డులోని బ్రాంచ్ పోస్ట్ కార్యాలయంలో వీటిని పోస్ట్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 50 వేల కార్డులు పోస్ట్ చేసినట్టు సత్తిరాజు తెలిపారు. తమ సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కెపి.నాగేశ్వరావు కార్యదర్శి పి.రమణ, సభ్యులు పాల్గొన్నారు.

నేడు యథావిధిగా కలెక్టరేట్‌లోనే స్పందన

కాకినాడ : జిల్లా స్థాయి స్పందన ప్రజా విజ్ఞాపనల స్వీకరణ కార్యక్రమం కాకినాడలో కలెక్టరేట్‌లో సోమవారం యథావిధిగా సాగుతుందని కలెక్టర్ డాక్టర్ కతికా శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9-30 గంటల నుంచి జరుగుతుందని జిల్లా అర్జీదారులు, జిల్లా అధికారులు ఈ అంశాన్ని గమనించాలని కలెక్టర్ కోరారు.


పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు

ఆదిత్యలో ప్రశాంతంగా జెఇఇ పరీక్షలు


ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలోని ఇంజనీరింగ్ కళాశాలలో జెఇఇ అడ్వాన్స్ పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా జరిగినట్టు క్యాంపస్ ఇన్‌ఛార్జి డాక్టర్ మేడపాటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. టెస్ట్ సెంటర్ అడ్మిన్‌గా ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు ఎం.రాజబాబు, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కళాశాలకు టి.శ్రీనివాసులు, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో వీర ప్రసాద్ పర్యవేక్షించారు. చీఫ్ సూపెరెంటిండెంట్‌గా ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, డాక్టర్ డోలా సంజయ్, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-కాకినాడ

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని పిఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ తిరుపాణ్యం, ఎం.శ్రీనివాస్, కేసరి శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం కాకినాడ పిఆర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలన్నారు. దీనిలో భాగంగా పర్యావరణాన్ని పరిరక్షించడం కాలుష్య నివారణ, ప్లాస్టిక్ నివారణ, మొక్కలను పెంచడం, పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం, వకృత్వం పోటీలలో విజేతలకు బహుమతులు, ప్రశంశాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నోరి బాల రామకృష్ణ, షేక్ అహ్మద్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ పాల్గొన్నారు.



గెలుపొందిన విద్యార్థులతో ప్రతినిధులు

టిడిపి ఆధ్వర్యాన ఏరువాక ప్రారంభం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్, ఏలేశ్వరం

రైతు సంక్షేమం పేరుతో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం నాలుగేళ్ళుగా చేసింది శూన్యం అని పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. సామర్లకోట ఎడిబి రోడ్డులో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యార్లగడ్డ రవి చంద్ర ప్రసాద్ పంట పొలాల్లో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ఏరువాక పౌర్ణమి సందర్భగా పంట పొలాల్లో దుక్కు దున్ని వ్యవసాయ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఆడబాల కుమార స్వామి, బడుగు శ్రీకాంత్, పాలకుర్తి శ్రీనివాసా చార్యులు, కంటే జగదీష్ మోహన్ (బాబు), ఫైన్ని శ్రీనివాసరావు పాల్గొన్నారు. టిడిపితోనే రైతులకు భరోసా లభిస్తుందని పార్టీ ప్రత్తిపాడు ఇన్‌ఛార్జి వరుపుల సత్యప్రభ రాజా అన్నారు. ఏరుపాక పౌర్ణమి సందర్భంగా ఆమె రైతులతో కలిసి అరక పట్టి పొలం దున్ని ఏరువాక కార్యక్రమంలో పాల్గొన్నారు.


ఏలేశ్వరంలో ఏరువాక ప్రారంభిస్తున్న టిడిపి నేతలు


వారధి కార్యక్రమంలో పాల్గొన్న ఎస్‌పి సతీష్‌కుమార్

ప్రజలంతా స్నేహభావంతో మెలగాలి

ప్రజాశక్తి-ఏలేశ్వరం

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు కులమతాలకు అతీతంగా స్నేహబంధంతో మెలగాలని ఎస్‌పి ఎం.సతీష్‌కుమార్ పిలుపునిచ్చారు. ప్రత్తిపాడు మండలం పోతులూరులో ఆదివారం నిర్వహించిన వారధి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. చిన్న చిన్న విషయాలకు పంతాలకు పోయి తగాదాలకు దిగడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో కక్షలు పెరిగిపోతాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై అప్రమత్తంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలు తీసుకోవడం సైబర్ నేరాలకు ఆకర్షితులయి సంఘ విద్రోహశక్తులుగా మారుతున్నారన్నారు. పిల్లలు వాటి బారిన పడకుండా అప్రమత్తంగా ఉండటం వల్ల ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించిన వారు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం డిఎస్‌పి కె.లతా కుమారి, సిఐ కె.కిషోర్ బాబు, ఎస్ఐ ఎం.పవన్ కుమార్ పాల్గొన్నారు.

బాలలపై నిరాదరణ తగదు

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

బాలలపై నిరాదరణ తగదని జిల్లా బాలల సంక్షేమ అధికారి సిహెచ్.వెంకట్రావు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ పీడిత బాలల దినోత్సవం సందర్భంగా ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పేదరికం కారణంగా తల్లిదండ్రులు తమ పిల్లల అవసరాలను తీర్చడం లేదని చెప్పడం సహజమన్నారు. పిల్లల ప్రాథమిక అవసరాలను తీర్చడం తల్లిదండ్రులు బాధ్యత అన్నారు. వారు శారీరకంగా, సామాజికంగా, మానసికంగా అభివద్ధి చేయడం తల్లిదండ్రుల బాధ్యత అన్నారు. పిల్లల అవసరాలను తీర్చకపోతే జీవితకాల సామాజిక, భావోద్వేగ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. అడబాల రత్నప్రసాద్, న్యాయవాది యనమల రామం పాల్గొన్నారు.

ఎస్‌పి బాలుకు పలువురి ఘన నివాళి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

తెలుగు, తమిళ, కన్నడ, హిందీ తదితర 16 భాషల్లో సుమారు 50 వేలకు పైగా పాటలు పాడిన గొప్ప నేపథ్య గాయకుడు ఎస్‌పి బాలసుబ్రమణ్యం అని అనకాపల్లి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గింజాల గంగరాజు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో బాలసుబ్రమణ్యం జయంతి సందర్భంగా ఆదివారం ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం గంగరాజు మాట్లాడుతూ బాలసుబ్రమణ్యం పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మ విభూషణ్, ఆరు జాతీయ చలనచిత్ర పురస్కారాలను అందుకున్నారన్నారు. ఫిలింఫేర్ అవార్డులు, రాష్ట్ర నంది అవార్డులు, ఎన్టీఆర్ జాతీయ పురస్కారం, కేరళ ప్రభుత్వం నుండి' హరి వరాసనం' పురస్కారాలను ఆయన అందుకున్నారన్నారు. అత్యధిక పాటలు పాడినందుకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో కూడా ఆయన పేరు నమోదయ్యిందని గంగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయకుడు, శ్రీ కోన విజయభాస్కరరావు మెమోరియల్ మ్యూజిక్ అసోసియేషన్ వ్యవస్థాపకులైన బిరుదా వెంకట సూర్య ప్రభాకర్ రావును ఘనంగా సత్కరించారు. అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయవాది యనమల రామం, డాక్టర్ సువర్ణ రాజు, డాక్టర్ కుమార్ యాదవ్, డాక్టర్ వేధుల శ్రీరామ శర్మ, రేలంగి బాపిరాజు, రాజా, చింతపల్లి సుబ్బారావు, సత్యనారాయణ చౌదరి పాల్గొన్నారు.



ప్రభాకరరావును సత్కరిస్తున్న అడబాల ట్రస్ట్ సభ్యులు

కార్టూ'నిజం'



విద్యార్థుల వికాసానికి పుస్తకాలు దోహదం

ప్రజాశక్తి - యంత్రాంగం

కాకినాడ విద్యార్థి సమగ్రాభివృద్ధికి పుస్తకాలు దోహదపడతాయని బాలమందిరం కన్వీనర్ అంగర గోపాలకష్ణ అన్నారు. గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో ఆదివారం జరిగిన వేసవి విజ్ఞాన శిబిరంలో కథలు-భాషానైపుణ్యాలు అంశంపై విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. పి.వీరబాబు, పి.జయరామ్ పాల్గొన్నారు. **పెద్దాపురం** విద్యార్థి దశలో క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని వ్యాయామ ఉపాధ్యాయుడు వానపల్లి లచ్చిబాబు, ఉపాధ్యాయిని వాడపల్లి విమలారాణి అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో ఆదివారం వారు వాలీబాల్, ఇతర క్రీడలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సింగం బుల్లయ్య, మరియమ్మ పాల్గొన్నారు. స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులో పూజితా సూర్య శ్రీ కరాటేలో శిక్షణ ఇచ్చారు. సుధీర్ కుమార్, అమత, నమ్రత, కూనిరెడ్డి రవికుమార్, రొంగల అరుణ్, కూనిరెడ్డి అరుణ, దారపు రెడ్డి కష్ణ, మంజుల, ఐశ్వర్య, సూరజ్ పాల్గొన్నారు.


విద్యార్థులను సత్కరిస్తున్న సభ్యులు

కరాటేలో విద్యార్థుల ప్రతిభ గర్వకారణం

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్


కరాటే అంతర్జాతీయ పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చాటడం గర్వకారణమని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక లయన్స్ క్లబ్ భవనంలో ఆదివారం విద్యార్థులను అభినందించారు. కరాటే కోచ్ డి.శంకరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ కష్ణమూర్తి, వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్, లయన్స్ డిస్ట్రిక్ట్ చైర్మన్ చిత్తులూరీ వీర్రాజు, భారత్ మాతా సేవా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ గొరకపూడి చిన్నయ్య దొర పాల్గొన్నారు.

రైతాంగాన్ని నట్టేట ముంచిన ప్రభుత్వం

ప్రజాశక్తి -కరప, జగ్గంపేట

వైసిపి అధికారంలోకి వచ్చాక వ్యవసాయ శాఖను పూర్తిగా నిర్వీర్యం చేసి రైతులను నట్టేట ముంచారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, కాకినాడ రూరల్ మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంత లక్ష్మీ సత్యనారాయణ మూర్తి విమర్శించారు. ఆదివారం గొర్రిపూడిలో చంద్రబాబు చిత్రపటానికి ధాన్యాభిషేకం, క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత లక్ష్మీ సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ... రైతుల పంటలకు గిట్టుబాటు ధర లభించక ఆర్థికంగా కుదేలవుతున్నారని, అధికారం రాకముందు రైతులకు ఎన్నో అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ రూ.మూడు వేల కోట్లతో ధరల స్థిరీకరణ చేపట్టి రైతులకు మేలు చేస్తామని చెప్పిన ఇచ్చిన మాటను మరచి పోయారన్నారు. ఈ కార్యక్రమంలో గండి వెంకటేశ్వరరావు, యనమదల వెంకటలక్ష్మి, దొరబాబు, బుంగ సింహాద్రి, గుల్లిపల్లి శ్రీనివాస్, చుండ్రు వెంకన్నరావు, కోటగిరి మహేంద్ర, గొల్లపల్లి బుజ్జి, జల్దాని నూకరాజు పాల్గొన్నారు.

రైతులకు మేలు కోసమే చంద్రబాబు నాయుడు ఇటీవల నిర్వహించిన టిడిపి మహా నాడులో మేనిఫెస్టోలో పథకాలను పెట్టారని మాజీ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ అన్నారు. చంద్రబాబు చిత్రపటానికి జగ్గంపేటలో ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.13,500 చొప్పున 67 వేల ఇవ్వాలని కానీ హామీని పక్కనపెట్టి రూ.37 వేలు మాత్రమే రైతులకు అందజేశారన్నారు. ప్రస్తుతం జగన్ పాలనతో ప్రజలు విసుగు చెందుతున్నారన్నారు. తాను జగ్గంపేట ఎంఎల్ఎగా పని చేసిన కాలంలో నాలుగు ప్రాజెక్టులను రైతులకు అంకితం చేశారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రైతులను ఎండగట్టిందని, దానికి నిదర్శనమే నాలుగేళ్లలో ఏమీ చేయకపోవడమే అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్‌విఎస్.అప్పలరాజు, రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు అడపా భారత్ బాబు, మాజీ ఎంపిపి మారిశెట్టి భద్రం, వేములకొండ జోగారావు, కొత్త కొండబాబు, రేఖ బుల్లి రాజు, రేఖ నూకరాజు, మర్రిపాక బండారు చిన్నయ్య, కాపవరపు వెంకటరాజు పాల్గొన్నారు.



జగ్గంపేటలో మాట్లాడుతున్న జ్యోతుల నెహ్రూ

యువతపై ప్రభావం చూపిన ఆరుద్ర

ప్రజాశక్తి కాకినాడ రూరల్

యువతరంపై ఎక్కువ ప్రభావం చూపిన ఆరుద్ర అభ్యుదయ కవి అని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ శిరీష పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ఆరుద్ర వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యుదయ రచయితల సంఘం వ్యవస్థాపకుల్లో ఆరుద్ర ఒకరని అన్నారు. వందలాది గేయాలు, గేయ నాటికలు, కథలు, నవలలు, సాహిత్య పరిశోదక వ్యాసాలు, వ్యంగ్య వ్యాసాలు ఎన్నో రచనలు ఆయన చేశారన్నారు. దాదాపు నాలుగు వేల పైచిలుకు సినిమా పాటలను ఆయన రాశారని అన్నారు. అభ్యుదయ సాహిత్యంలో పరిచయం అవసరం లేని సాహితీమూర్తుల్లో ఆరుద్ర ఒకరని అన్నారు. కవిత్వం, పరిశోధన రెండింటిని వినియోగిస్తూ కవి పరిశోధకుడిగా నవ్యత కోసం పరితపించిన నిత్య శోధకుడు, హేతువాది ఆరుద్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రాజా, చింతపల్లి సుబ్బారావు, రేలంగి బాపిరాజు, బివిఎస్.ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.


ఆరుద్రకు నివాళులర్పిస్తున్న సభ్యులు

ఘనంగా ఉయ్యాల తాళ్ల ఉత్సవం

ప్రజాశక్తి - పెద్దాపురం

మరిడమ్మ అమ్మవారి జాతరలో భాగంగా పౌర్ణమి రోజైన ఆదివారం ఉయ్యాల తాళ్ల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తరతరాలుగా వస్తున్న ఆచారంలో భాగంగా పాత పెద్దాపురం వాసులు అమ్మవారి ఉయ్యాలకు సంబంధించి ఎంపిక చేసిన తాడి చెట్లను యువకులు మోకు తాళ్లతో జట్టీలు కట్టి ఏలేరు అవతల నుండి మోసుకుంటూ అమ్మవారి ఆలయం వరకు తీసుకువచ్చారు. పాత పెద్దాపురం, కోట ముందు, దర్గా సెంటర్, ప్లీడర్ల వీధి, మెయిన్ రోడ్డు మీదుగా అమ్మవారి ఆలయం వరకు గరగల జానపద నత్యాలు, డప్పుల దరువుల మధ్య ఉయ్యాల తాళ్ల ఉత్సవం ఉత్సాహంగా కొనసాగింది. దారి పొడవునా మహిళలు తాడి చెట్లను నీళ్లతో తడిపి పసుపు, కుంకుమలు పూసి సకాలంలో వర్షాలు పడి పంటలు బాగా పండాలని పూజలు చేశారు. మున్సిపల్ కౌన్సిలర్ ఆరేళ్ల వీరరాఘవ, నందికి లోవరాజు, కప్పల అబ్బులు, ఇజ్జన చిన్న అబ్బులు, ఆంజనేయులు, బచ్చల ఏసుబాబు, వర్ధనపు రాఘవ, అర్జున్ ఆలయ అనువంశిక ధర్మకర్త డాక్టర్ చింతపల్లి బ్రహ్మాజీ, రాయ విజయకుమార్, రాయ రామచంద్ర ప్రసాద్, సిహెచ్.హరి గోపాల శర్మ, వెంకట శాస్త్రి అవధాని పాల్గొన్నారు.


ఉయ్యాలకు సిద్ధం చేసిన చెట్లతో గ్రామస్తులు


మండల కార్యాలయంలో వెలుగుతున్న లైట్లు

కార్యాలయంలో పగలే లైట్లు

ప్రజాశక్తి-గండేపల్లి

మండల కేంద్రమైన గండేపల్లిలో మండల కార్యాలయం వద్ద ఉదయం 11 గంటలైనా లైట్లు వెలుగుతూనే ఉన్నాయి. ఉదయం 11 గంటలైనా విధులకు సక్రంగా రాకపోగా వచ్చిన తర్వాత కార్యాలయం వద్ద వెలుగుతున్న లైట్లు ఆర్పకపోవడంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

ఆణిముత్యంలా వెలిగిన కబీర్‌దాస్

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

ఆణిముత్యం వలె వెలుగొందిన వారిలో అగ్రగణ్యుడైన కబీర్ దాస్ గొప్ప జ్ఞాని అని విశ్రాంత తహశీల్దారు రేలంగి బాపిరాజు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో కబీర్ దాస్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 4, 1399లో వారణాసిలో జన్మించిన కబీర్ దాస్ 120 సంవత్సరాలు సుదీర్ఘ జీవితాన్ని చూశాడన్నారు. మతాల మధ్య సామరస్యత ఉండాలని, భగవంతుని ఎక్కడో వెతకడం కాదని నీలోనే ఉన్నాడని గ్రహించాలని ఆయన ఉద్బోధించాడన్నారు. రాయికి పంచభక్ష పరమాన్నాలు పెట్టే కన్నా ఆకలితో ఉండే సాటి మానవుడికి అన్నం పెట్టాలనేది ఆయన బోధనల సారాంశం అని బాపిరాజు తెలిపారు. రాజా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష, అడబాల రత్న ప్రసాద్, బివిఎస్.ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు చర్యలు

డిప్యూటీ లేబర్ కమిషనర్ లక్ష్మీనరసయ్య



ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

సమాజాన్ని సవాలు చేస్తున్న బాలకార్మిక వ్యవస్థ ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం కొన్ని చర్యల్ని చేపడుతోంది. ఇది సామాజిక-ఆర్థిక సమస్యతో ముడిపడి వుండడం వల్లనూ, దారిద్ర్యంతోనూ, నిరక్షరాస్యతతోనూ కూడుకున్నది కావడంతో పూర్తిగా నశించడం లేదు. ఈ నేపథ్యంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జిల్లాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని డిప్యూటీ లేబర్ కమిషనర్ (డిఎల్‌సి) జి.లక్ష్మీ నరసయ్య తెలిపారు. దీనికి సంబంధించి పలు అంశాలను ఆయన ప్రజాశక్తి ఇంటర్వ్యూలో వివరించారు.

బాల కార్మికులపై స్పెషల్ డ్రైవ్ ఎప్పటి నుంచి ప్రారంభమైంది..?

ఈ నెల 1 నుంచి 30వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం. కార్మిక శాఖ తోపాటు స్త్రీ, శిశు సంక్షేమ, విద్యా, పోలీస్, సోషల్ వెల్ఫేర్, ఎన్జీవో సంఘాల ప్రతినిధులు కలిపి జిల్లాలో ఆరు బందాలు బాల కార్మికులను గుర్తించడానికి డ్రైవ్ కొనసాగిస్తున్నాం.

జిల్లాలో ఎంత మంది బాల కార్మికులు ఉన్నారు..?

కాకినాడ జిల్లాలో 2022 నుంచి ఇప్పటివరకు 70 మంది బాల కార్మికులను వివిధ ప్రాంతాల్లో గుర్తించాం. వారికి కౌన్సిలింగ్ ఇచ్చి బడులకు వెళ్లేలా వివిధ శాఖల సహకారంతో చర్యలు తీసుకున్నాం. సంబంధిత యజమానుల నుంచి రూ.1.36 లక్షలు అపరాధ రుసుము వసూలు చేసి బాల కార్మికులకు దక్కేలా చేసాం. ఈ నెల ఒకటో తేదీ నుంచి నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో గొల్లపాలెం, కాకినాడ పెద్ద మార్కెట్, సర్పవరంలో ముగ్గురు బాల కార్మికులను గుర్తించి యజమానులకు కౌన్సిలింగ్ ఇచ్చాం.

ఎక్కడెక్కడ తనిఖీలు చేపడుతున్నారు..?

జిల్లాలో వివిధ పరిశ్రమలు, దుకాణాలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, భవన నిర్మాణాలు జరిగే ప్రదేశాల్లో ఎక్కువగా బాల కార్మికులతో పని చేయించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే తమ బందాలు ఆయా ప్రాంతాల్లో ఉదయం, సాయంత్రం తనిఖీ చేపట్టి బాల కార్మికులను గుర్తించేందుకు చర్యలు తీసుకున్నాం.

బాల కార్మికులతో పని చేస్తే ఏ చర్యలు తీసుకుంటున్నారు..?

బాలకార్మిక వ్యవస్థ (నిషేధం-నియంత్రణ) అనే చట్టం 1986 ప్రకారం కొన్ని ప్రమాదకరమైన వత్తులు, పరిశ్రమల్లో పిల్లలు పనిచేయడం నిషేధించింది. దీని ప్రకారం ఆయా యజమానులు పిల్లలకు ఇస్తున్న వేతనంలో పది రెట్లు అపరాధ రుసుము విధించి బాల కార్మికులకు అందేవిధంగా చర్యలు తీసుకుంటున్నాం. సంబంధిత కోర్టులో యజమానిపై ఛార్జిసీటు దాఖలు చేస్తున్నాం. పిల్లలు చదువుకునే విధంగా విద్యాశాఖకు అప్పగిస్తున్నాం. హాస్టల్లో ఉండి చదువుకునే అవకాశం కూడా కల్పిస్తున్నాం. తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పనులకు పంపకుండా బడులకు పంపే విధంగా కౌన్సిలింగ్ ఇస్తున్నాము.

ఉపాధికి పెట్టని కోట దేవి ఫిషరీస్

ప్రజాశక్తి-జగ్గంపేట

మెట్ట ప్రాంతంలో అనేకమంది పేదలు, కార్మికులకు ఉపాధి కల్పిస్తూ దేవి ఫిషరీస్ ప్రయివేటు లిమిటెడ్ సంస్థ తోడ్పడుతోందని సంస్థ సీతానగరం బ్రాంచ్ మేనేజర్ వేమకుర్తి సురేష్ తెలిపారు. సంస్థ గురించి పలు వివరాలను ఆయన వెల్లడించారు. కాకినాడ జిల్లాలోని సుమారు 18 మండలాలు, ఏజెన్సీ జిల్లా అల్లూరి నుంచి 8 మండలాలు, తూర్పు గోదావరి జిల్లాలోని కొన్ని మండలాలకు చెందిన అనేకమంది ఈ సంస్థలో పని చేస్తున్నారని తెలిపారు.

ప్రధానంగా వ్యవసాయ పనులపై ఆధారపడిన పలువురు పనుల్లేని రోజుల్లో ఇబ్బంది పడేవారు. ఐదేళ్ల కిందట జగ్గంపేట మండలంలోని సీతానగరంలో దేవి ఫిషరీస్ కంపెనీ స్థాపించడంతో రోజుకు సుమారు వెయ్యి మంది కార్మికులకు ఉపాధి పొందుతున్నారు. ప్రతి గ్రామానికీ నేరుగా కంపెనీ బస్సుల్లోనే రాకపోకలు జరుగుతున్నాయి. కార్మికులు ఇఎస్ఐ, పిఫ్ అమలు చేస్తున్నారు. డ్యూటీలో ఉన్న కార్మికులకు నామమాత్రపు రుసుములతో టీ, టిఫిన్, భోజనం అందుబాటులో ఉన్నాయి. కార్మికులకు అత్యవసర సమయాల్లో అంబులెన్స్ సదుపాయం ఉంది.



దేవి ఫిషరీస్ ఫ్యాక్టరీ

ఉపాధి దొరుకుతోంది



మాది అల్లూరి జిల్లా గంగవరం మండలంలోని ఒక కుగ్రామం. నాలుగేళ్ల నుంచి సీతానగరంలోని దేవి ఫిషరీస్‌లో ఉపాధి పొందుతున్నాను. కంపెనీ స్థాపించక ముందు కూలికి వెళ్లేదాన్ని. ఏడాదిలో సగం రోజులు కూడా పని లేపోవడంతో కుటుంబ పోషణకు పలు ఇబ్బందులు పడేదాన్ని.

- పల్లి నాగదేవి, పెదగార్లపాడు, గంగవరం మండలం.

అందరికీ పని కల్పిస్తున్నారు



దేవి ఫిషరీస్‌లో నాలుగేళ్లుగా ఉపాధి పొందుతున్నాను. యేడాదిలో కొన్ని రోజుల పాటే పని ఉండటం వల్ల కుటుంబం గడపడం కష్టమయ్యేది. మహిళలకు పని కల్పించడం వల్ల పిల్లలకు కావాల్సిన కనీస సదుపాయాలు నెరవేర్చగలుగుతున్నాను.

- వెన్నేటి సత్యవతి, గోకవరం, తూర్పుగోదావరి జిల్లా

వలస బాధ తప్పింది



నాలుగేళ్ల క్రితం హైదరాబాద్, గుంటూరు ప్రాంతాలకు వలస పోయి పని చేసేవాడిని. ప్రస్తుతం సీతానగరంలోని సంస్థలో కార్మికునిగా పనిచేస్తున్నాను. నా స్వగ్రామమైన నెల్లిపూడి నుంచి నేరుగా కంపెనీకి వచ్చి పనిచేసుకొని మరలా ఇంటికి చేరుకుంటున్నాను.

సారపు శ్రీను, గంగవరం మండలం, అల్లూరి జిల్లా

ఘనంగా పూర్వ విద్యార్థుల కలయిక

ప్రజాశక్తి-రామచంద్రపురం

ద్రాక్షారామ పివిఆర్ జూనియర్ కళాశాల ఇంటర్ 1986- 88 బ్యాచ్ విద్యార్థుల అపూర్వ కలయిక ఆదివారం ఘనంగా జరిగింది. పూర్వ విద్యార్థులంతా 37 సంవత్సరాల క్రితం కలిసిచదువుకున్నారు. ఈ సందర్భంగా పాత స్నేహితులను కలిసి కాసేపు సరదాగా ఆనాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. పలువురు ఉద్యోగులు గాను, కొందరు వ్యాపారులు గాను, కొందరు రాజకీయ నాయకులుగాను స్థిరపడ్డారు. తమకు విద్య నేర్పిన అప్పటి ఉపాధ్యాయులు మెర్నీడి సత్యనారాయణమూర్తి, ఎస్‌డిఎస్.ప్రకాష్ రావు, యు.సత్తిరాజు చౌదరి, కె.నాగేశ్వరరావు, నున్న నరసింహమూర్తి, ప్రిన్సిపల్ సిహెచ్.గగ్గయ్యలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, ఉద్యోగ సంఘం నాయకులు విత్తనాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ దున్న అన్నవరం, తోట కాశి, కొప్పిశెట్టి నారాయణమూర్తి, పిండిప్రోలు రవి, రాంబాబు, ఆహ్వాన సంఘం నాయకులు కోళ్ల శ్రీను, కె.రాధ, పి.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ద్రాక్షారామ పివిఆర్ జూనియర్ కళాశాల పూర్వవిద్యార్థులు

పూడుకుపోయిన మేజర్ డ్రెయిన్లు



రామచంద్రపురం-వెల్ల డ్రెయిన్ దుస్థితి

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రాపురం నుంచి వెల్ల గ్రామానికి వెళ్లే దారిలో రహదారికి రెండు వైపులా గల ప్రధాన మురుగు కాలువలు పూడుకు పోయాయి. వీటిని ఇంతవరకు డ్రెయినేజీ శాఖ అధికారులు పట్టించు కోలేదు. ఇక్కడ పంట కాలువ మురికి కాలువ కూడా పూడికలతో నిండిపోయాయి. రామచంద్రపురం పెద్ద వంతెన దిగువ నుంచి రామారావు పేట వరకు పూర్తిగా ఆక్రమణలకు గురైంది. కొన్ని చోట్ల పూర్తిగా పూడుకుపోయింది. అక్కడ చాలామంది డ్రెయినేజీపై ఇల్లు కట్టుకున్నారు. పశువుల పాకలు వేసుకున్నారు. ఇంకా పలు రకాల నిర్మాణాలు చేశారు. దీని ప్రభావం రామచంద్రపురం శివారులో ఉన్న ముచ్చిమిల్లి ఆ దిగువన ఎగువన సుమారు ఐదు వందల ఎకరాల ఆయకట్టు వ్యవసాయ భూముల మీద ప్రభావం చూపిస్తోంది. ఆ ప్రాంతం నుంచి ముచ్చిమిల్లి ఆపైన ఉన్న భూములు వందల ఎకరాలు చిన్నపాటి వర్షానికి కూడా ముంపునకు గురవుతున్నాయి. దీని గురించి డ్రెయినేజీ బోర్డు గాని అధికారులు కానీ రాజకీయ నాయకులు గాని ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదనీ రైతులు చెబుతున్నారు. పూడికతీత నిధులు వ్యవసాయ రంగానికి కేంద్ర నిధులు ఎన్ని వస్తున్నా ఎక్కడ వాటిని సద్వినియోగం చేసిన జాడకనిపించట్లేదని రైతులు అంటున్నారు. వచ్చే వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని అక్కడ ఆక్రమణలు తొలగించి, డ్రెయినేజీని పూడికి తీయించవలసిందిగా పరిసర ప్రాంతాలు రైతులు కోరుతున్నారు.



వెల్ల పంట కాలువ పరిస్థితిఇలా.

పలువురికి జాతీయ అవార్డుల ప్రదానం

ప్రజాశక్తి-ఐ.పోలవరం

సాంస్కృతిక సారధిగా ప్రసిద్ధి చెందిన డాక్టర్ పుల్లెపు వెంకటేశ్వరరావు 70వ పుట్టినరోజు వేడుకలు సందర్భంగా ఆదివారం పలువురికి జాతీయ అవార్డులు ప్రదానం చేశారు. ప్రజ్ఞ సాహితి ఆధ్వర్యంలో సైన్స్ చక్రవర్తిగా ప్రసిద్ధి చెందిన డాక్టర్ సివి.సర్వేశ్వరశర్మకు సర్ సివి.రామన్ జాతీయ సాఫల్య పురస్కారం, కలలైమామణి అవార్డు పొనుగుమట్ల విష్ణుమూర్తికి, పెరియార్ రామస్వామికి జాతీయ జీవన సాఫల్య పురస్కారం అందజేశారు. రాష్ట్ర అవార్డులుగా ఆరుద్ర అవార్డును పచ్చిమాల శివ నాగరాజుకు, ఆత్రేయ అవార్డును విత్తనాల ప్రసాదరావుకు అందజేశారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉంగరాల వెంకటేశ్వరరావు, మద్దెల వెంకటేశ్వరరావు, జన విజ్ఞాన వేదిక ప్రతినిధి రామారావు, అమలాపురం మున్సిపల్ కౌన్సిలర్ దుర్గాబాయి, టివి.సుబ్రహ్మణ్యం, జంపా సత్యనారాయణ, సలాది సత్తిబాబు, రేవు యజ్ఞశ్రీ, దంగుడుబియ్యం నారాయణరావు, ప్రత్తి సత్తిబాబు, ఎంవి.సూర్జం, వై.బాలరాజు, ఆకొండి శ్రీనివాస్, కాశి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



అవార్డులు అందజేస్తున్న దృశ్యం

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని కొత్తూరు సెంటర్ నుంచి వెదురుమూడి వెళ్లే ఆర్ అండ్ బి రహదారిపై పెదపళ్ల పరిధిలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండపేట మండలం కేశవరంలో మైత్రి ఫర్నిచర్ షాప్‌లో పని చేస్తున్న కపిలేశ్వరపురం మండలం కోరుమిల్లికి చెందిన సుంకర బాబా ప్రసాద్ (30) తన పని ముగించుకుని స్వగ్రానికి బయల్దేరాడు. పెదపళ్ల వద్దకు వచ్చేసరికి సంధిపూడి వైపు నుండి కొత్తూరు సెంటర్ వైపు వెళ్తున్న ట్రాక్టర్ ప్రమాదవశాత్తు తన బైకును ఢీకొంది. ట్రాక్టర్ తన మీదుగా వెళ్ళడంతో బాబా ప్రసాద్ అక్కడికక్కడే మతి చెందాడు. మతదేహాన్ని స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ముగ్గురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

అధికంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ముగ్గురిపై డ్రంకన్ డ్రైవ్ కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ సిహెచ్.సుధాకర్ తెలిపారు. ఆయన ఆదివారం బొబ్బర్లంక బ్యారేజీ వద్ద వాహన సాధకులు ఎనలైజ్ బ్రీతింగ్ మిషన్‌లో పరీక్షించగా అధికంగా మద్యం సేవించినట్టు గుర్తించారు. కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా జరిగే ప్రమాదాలు మరియు హెల్మెట్ ధరించి వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు. ఆయన వెంట ఎఎస్ఐ శ్రీనివాస్, రైటర్ ప్రభాకర్, సిబ్బంది సత్యనారాయణ, పండు బాలగంగాధర్ ఉన్నారు.

పాము కాటుకు రైతు మృతి

ప్రజాశక్తి - అంబాజీపేట

పాము కాటుకు రైతు మృతి చెందాడు. వాకలగరువులో ఈ సంఘటన ఆదివారం జరిగింది. వాకలగరువు కు చెందిన పేరాబత్తుల వెంకటేశ్వరరావు(56) పొలంలో బీరకాయలు కోస్తున్న సమయంలో రక్త పింజరి పాము అతనిని కాటు వేసింది. దీంతో అతను మృతి చెందాడు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

ఎఎంసి చైర్మన్‌కు ఘన సత్కారం

ప్రజాశక్తి - తాళ్ళరేవు

తాళ్ళరేవు మాదవరాయుని పేటలో ధనమ్మ తల్లి జాతర ఉత్సవంలో ముమ్మివరం మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిపూడి శివన్నారాయణను ఆలయ కమిటీ, గ్రామపెద్దలు ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేత ఆకుల వెంకన్న, ఆలయ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

ప్రఖ్యాత వైద్య శాస్త్రవేత్త డాక్టర్ విలియం హార్వే

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

గుండె పని చేసే తీరు, శరీరంలో రక్త ప్రసరణ జరిగే పద్ధతిని చాలా శతాబ్దాల క్రితం వివరించిన ప్రఖ్యాత వైద్య శాస్త్రవేత్త డాక్టర్ విలియం హార్వే అని డాక్టర్ సువర్ణ రాజు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ విలియం హార్వే వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సువర్ణ రాజు మాట్లాడుతూ మనిషి గుండెకు సంబంధించిన పూర్తి వివరాలను మిగతా జంతువుల గుండెలతో పోల్చి చూసి శాస్త్రబద్ధంగా అందజేసిన ఘనత విలియం హార్వేకే దక్కుతుందని అన్నారు. శరీరంలో రక్తం యొక్క పూర్తి ప్రసరణను గుర్తించిన మొదటి వైద్యుడు విలియం హార్వే అని సువర్ణ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కుమార్ యాదవ్, డాక్టర్ వేధుల శ్రీరామ శర్మ, అడబాల రత్న ప్రసాద్, చింతపల్లి సుబ్బారావు, రాజా, రేలంగి బాపిరాజు పాల్గొన్నారు.

ముందస్తు సాగుకు రైతులు సమాయత్తం అవ్వాలి

ప్రజాశక్తి కాజులూరు

రైతులు ముందస్తు సాగుకు సమాయత్తం కావాలని మండల వ్యవసాయ అధికారి ఎ.అశోక్ సూచించారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ అధికారి రైతులతో మాట్లాడుతూ ఇప్పటికే కాలువలకు నీరు విడుదల చేశారన్నారు. రెండు మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో కాలువలకు నీరు అందుతుందని తెలిపారు. నీటిని దష్టిలో ఉంచుకుని ముందిస్తూ సాగుకు రైతులు ఉపక్రమిస్తే తుపానుల బారిన పడకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవచ్చన్నారు. మండలంలోని 18 వేల ఎకరాల్లో సాగుకు ఉపక్రమిస్తున్నారని తెలిపారు. రైతులకు అవసరమైన ముందుగా రైతు భరోసా కేంద్రాలలో సిబ్బందికి సమాచారం ఇస్తే నాణ్యమైన విత్తనాలు సరఫరా చేస్తామన్నారు. ముందస్తు సాగు వల్ల రెండు పంటలతో పాటు అదనపు ఆదాయం కోసం మూడో పంటగా పైర్లు వేసుకుంటే రైతుకు, చేనుకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

మృతుల కుటుంబాలను ఆదుకోవాలి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

ఒడిశాలో రైలు ప్రమాద మృతులకు, బాధిత కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తిగా పరిహారం ఇచ్చి ఆదుకోవాలని ప్రజా నాట్య మండలి డిమాండ్ చేసింది. స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు కరణం ప్రసాదరావు మాట్లాడారు. ఒడిస్సా రైలు ప్రమాదంలో దాదాపు 273 మంది చనిపోవడం విచారకరమన్నారు. ఇటువంటి ప్రమాదాలు భవిష్యత్తులో జరగకుండా చర్యలు తీసుకోవాలని సమావేశం కోరింది. తొలుత మృతులకు సంతాపంగా నివాళులర్పించారు. ఈ సమావేశంలో నాయకులు డి.సత్యనారాయణ, దారపురెడ్డి కృష్ణ, ఎస్.బంగారు రాజు, ఎం.ఏడుకొండలు. కరణం గోవిందరాజు, నిహారిక, ఎం.సత్తిబాబు, ఆర్.వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

రైతు బంధు పథకం ప్రకటనపై హర్షం

ప్రజాశక్తి-మండపేట

రాజమహేంద్రవరంలో ఇటీవల మహానాడులో విడుదల చేసిన మినీ మ్యానిఫెస్టోలో రైతులకు రైతుబంధు పథకం ద్వారా సంవత్సరానికి రూ.20వేలు వారి ఖాతాల్లో జమ చేస్తానని మాజీ సిఎం నారా చంద్రబాబు వెల్లడించడం హర్షణీయమని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో రైతులు, టిడిపి నాయకులతో కలిసి చంద్రబాబు చిత్రపటానికి ఎంఎల్ఎ వేగుళ్ల క్షీరాభిషేకం చేశారు.

యానాం వార్తలు

శిబిరాల్లో పలువురి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - యానాం

ఒఎన్‌జిసి సంస్థ ద్వారా గిరియంపేట, దరియాల తిప్ప, కనకాలపేటలో 396 మందికి ఆదివారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాలు విజయవంతంగా ప్రజలందరూ సద్వినియోగం చేసుకున్నారని ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పేర్కొన్నారు. కనకాలపేటలో కామిశెట్టి పరశు రామ వరప్రసాదరావు నాయుడు ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 396 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, 50 మందికి కంటి ఆపరేషన్ అవసరం ఉందని వైద్యులు నిర్ధారించారు. దీంతో వారిని రాజమహేంద్రవరం పరమహంస యోగానంద నేత్రాలయానికి ఆపరేషన్ నిమిత్తం పంపించారు. 210 మందికి ఉచిత కళ్లజోళ్లు పంపిణీ చేశారు. మొత్తంగా 90 మందికి కంటి ఆపరేషన్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరాలకు సహాయ సహకారాలు అందించిన ఒఎన్‌జిసి, ఈస్ట్రన్ ఆఫ్ షోర్ కాకినాడ, ఇనోదయ ఆసుపత్రి, ఉత్థాన్ సేవా సమితి, లయన్స్ క్లబ్ పిల్లారాయ యానాం తదితరులకు ఎంఎల్ఎ అశోక్ కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఎ మునిస్వామి, ప్రభుత్వ ఆసుపత్రి ఎడి పలాస్ కుమార్ సెంధ్యాల్, విద్యుత్ శాఖ ఎఇ లంక కృష్ణారావు, పిడబ్ల్యుడి ఎఇ కాళ్ళ నాగరాజు, సిఐ షణ్ముగం, ఎస్ఐ శేరు నూకరాజు, లయన్స్ క్లబ్ యానాం పిల్లారాయ అధ్యక్షుడు పులవర్తి శ్రీను, పాఠశాల ప్రధానోపాధ్యాయిని లక్ష్మి, హంసాని రామ లక్ష్మణుడు, కనకాల కష్ణ,కనకాల రాజు, మాగాపు సుబ్బలక్ష్మి, కనకాల పేట గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

సావిత్రి నగర్‌లో..

పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కష్ణారావు 60వ పుట్టినరోజును పురస్కరించుకుని సావిత్రి నగర్ యువత అధ్యక్షుడు మల్లాడి రాజు ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆర్ఎఎ మునిస్వామి ప్రారంభించారు. ఈ శిబిరంలో అపోలో, మౌర్య, కిమ్స్, సూర్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో ఇసిజి, సుగర్, కంటి పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాడి శామ్యూల్, గిడ్ల చంద్రరావు, పెండెం సూర్య ప్రకాష్, శేరు కృష్ణ, గూటం శివ గణేష్, బాబూరావు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియం ప్రారంభానికి ఆదేశం

ప్రజాశక్తి - యానాం

కనకాలపేట గ్రామ ఇండోర్ స్టేడియం నిర్మాణం పూర్తయ్యి సంవత్సరం గడుస్తున్నా ప్రారంభించడం లేదని తక్షణం ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్తులు ఆదివారం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ఆర్ఎఎ మునిస్వామి దష్టికి తీసుకువచ్చారు. స్థానిక కనకాలపేట కెపివిఎన్ ప్రభుత్వ హైస్కూల్లో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ప్రారంభించిన అనంతరం స్కూల్ ఆవరణలో ఉన్న ఇండోర్ స్టేడియం,పరిసర ప్రాంతాలు దుస్థితిని ఎంఎల్ఎ అశోక్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న పీడబ్ల్యుడి ఇంజనీరు నాగరాజును ప్రశ్నించారు. స్టేడియం నిర్మాణం పూర్తయ్యి సంవత్సరం గడుస్తున్నా ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. స్టేడియం నిర్వహణ లేకపోవడంతో స్టేడియం ఆవరణ చుట్టూ పిచ్చిమొక్కలు మొలవడమే కాక పాములు సైతం వస్తున్నాయని స్థానిక యువకులు ఎంఎల్ఎ అశోక్ దష్టికి తీసుకువచ్చారు. ఇండోర్ స్టేడియంలో సెంట్రల్ ఎసి వేయాల్సి ఉందని నాగరాజు తెలిపారు. దీనికి స్పందించిన ఎంఎల్ఎ అశోక్ స్టేడియం త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు.

నేడు రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - యానాం

బెజవాడ గార్డెన్‌లో ఉన్న అగ్నికుల క్షత్రియ కల్యాణ మండపంలో ఈ నెల 5న రక్త దాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు యానాం ఎన్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లాడి శామ్యూల్ తెలిపారు. పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కష్ణారావు పుట్టినరోజును పురస్కరించుకుని ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ పాల్గొని రక్త దానం చేయాలని ఆయన కోరారు.

లో వోల్టేజీ సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

లో వోల్టేజీతో మండలంలోని గ్రామాలలో ప్రజలు నాన ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు వేసవిలో అనధికార విద్యుత్ కోతలతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతులు గురై మొరాయించడంతో తాత్కాలిక మరమ్మతులు చేసినా అవి పని చేయక తరచూ విద్యుత్ అంతరాయం కలగడంతో పగలు, రాత్రి ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదు. విద్యుత్ లోడ్ సరిపడ లేకపోవడంతో కాలం చెల్లిన ట్రాన్స్‌ఫార్మర్లను మరమ్మతులు చేసి వాటిని పునరుద్ధరిస్తున్నారు. విద్యుత్ వినియోగం రోజురోజుకీ పెరుగుతున్న దానికి అనుగుణంగా విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరా చేయకపోవడంతో అవస్థలు పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలుగు రోజుల నుంచి మండలంలోని ర్యాలీ శివారు బుల్లి రేవు, గుడిమెరక వీధి, పిటకా వీధి, లొల్ల గ్రామంలోని శ్రీరామ నగర్ వాటర్ ట్యాంక్ సెంటర్, వెంకటాయపేట, ఆత్రేయపురంలోని అగ్రహారం బండారి కాలనీ తదితరచోట్ల లో వోల్టేజ్ తో పాటు విద్యుత్ కి అంతరాయం కలుగుతుంటే కనీస మరమ్మతులు చేసే వారే కరువయ్యారని ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మండలంలోని లొల్ల, పేరవరం, వద్దిపర్రు తదితర గ్రామాల్లో విద్యుత్ శాఖ సిబ్బంది లేకపోవడంతో ఆ గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారు. లొల్ల గ్రామంలో గత శుక్రవారం అర్ధరాత్రి విద్యుత్ సరఫరా లేకపోవడంతో అవస్థలు పడ్డారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు అలాగే చేసుకుని విద్యుత్ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

తాత్కాలిక మరమ్మతులు చేస్తున్నారు



గత వారం రోజులుగా లో వోల్టేజ్‌తో ఫ్యాన్లు తిరగక, బోరు బావులు, మోటార్లు పనిచేయక ఇబ్బందులు పడుతున్నాం. విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా తాత్కాలిక మరమ్మతులు చేస్తున్నారు తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదు.

-సిహెచ్ శ్రీనివాస్ ర్యాలీ, బుల్లియ్య రేవు

పాస్‌పోర్ట్ పోయింది

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అల్లవరం మండలం, అల్లవరం వాస్తవ్యులు బండిగుప్తాపు శ్రీరామకృష్ణ, తండ్రి: పాండురంగ కు చెందిన **N2887834** నెంబర్ గల పాస్‌పోర్ట్ జిరాక్స్ కొరకు అల్లవరం మార్కెట్ వీధి నుండి గంటాలమ్మ గుడి సెంటర్ వైపు వెళుతుండగా మార్గమధ్యలో పడిపోయింది. దొరికిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు.

బండిగుప్తాపు శ్రీరామకృష్ణ
తండ్రి: పాండురంగ, డో.నెం. 5-30,
మార్కెట్ వీధి, అల్లవరం ,
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 92929 57777

PUBLIC NOTICE
In The Court Of The Senior Civil Judge :: Peddapuram
Creditor I.P.No. 12/2023

Between:
Burra Tatarao @ Dorababu
...Petitioner (Creditor)
AND
1) Madireddi Dorababu
...Respondent (Debtor)
2) Madireddi David Rajkumar
3) Madireddi Salman Vijayakumar
...Respondents /Donees
(2,3 Respondents being minors rep. by their Father, Natural Guardian, Madireddi Dorababu, the 1st Respondent)
4) The Official Receiver, E.G.Dt, Rajamahendravaram
...Respondent / Official Receiver

It is informed to all the public that the above named Petitioner has made above numbered Insolvency Petition before the Hon'ble Court praying to adjudicate the above named 1st respondent as INSOLVENT and annul the registered settlement deed dt.02-02-2023, Doc. No. 340/2023 and 02-02-2023, Doc. No.341/2023, executed in favour of respondents 2&3, by 1st respondent, relating to his land of Ac.1-00 in S.No. 94/1 of Gorinta Village, in Peddapuram Mandal, holding that those transfers are an act of Insolvency, and to appoint Official Receiver for administration properties covered under above registrerd documents.

It is informed to you all the people, that if anybody has any objections, in above matter shall attend in person or through an advocate before abve **Hon'ble Court on 13-06-2023 at 10:30 A.M. to submit their objections.** If no objections were received, the matter will be proceed further and will adjudicate as per Law and Procedure.

D.V.S.S.RAMACHANDRA RAO
Advocate for Petitioner,
Sivalayam Street, Peddapuram.
Cell: 99856 91536